క్లుప్తంగా

ఘనంగా గౌరీపరమేశ్వరుల నిమజ్జనం


గౌరీపరమేశ్వరులను ఊరేగిస్తున్న గ్రామస్తులు

మాకవరపాలెం: గౌరీపరమేశ్వరుల నిమజ్జన మహోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. లచ్చన్నపాలెంలో మూడు రోజులపాటు ఈ ఉత్సవాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా శుక్రవారం రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. శనివారం గ్రామస్తులంతా గౌరీపరమేశ్వరుల విగ్రహాలను పురవీధుల్లో ఊరేగింపు చేశారు. అనంతరం నిమజ్జనం చేశారు.

కె.కోటపాడు ఎస్ఐగా లక్ష్మీనారాయణ బాధ్యతల స్వీకరణ



కె.కోటపాడు: స్థానిక పోలీసు స్టేషన్లో ఎస్ఐగా డి.లక్ష్మీనారాయణ శనివారం బాధ్యతలను స్వీకరించారు. బదిలీల్లో భాగంగా సబ్బవరం ఎస్ఐగా పని చేస్తున్న ఆయన ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు సిబ్బంది సహకారంతో చర్యలు తీసుకుంటానన్నారు.

ఆడియో కాన్ఫరెన్స్‌లో రైతులకు సాగు సూచనలు


ఆడియో కాన్ఫరెన్స్‌లో శాస్త్రవేత్తల సలహాలు వింటున్న రైతులు

రావికమతం: కృషి విజ్ఞాన కేంద్రం, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మత్సవానిపాలెం గ్రామ రైతులకు చీడపీడలు, వాటి నివారణకు సలహాలు సూచనలు ఆడియో కాన్ఫరెన్స్‌లో శాస్త్రవేత్తలు అందించారు. కేవీకే ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. రాజ్‌కుమార్ పలు సలహాలిచ్చారు. వరి మాగాణిలో దుక్కి దున్నకుండానే అపరాలు సాగు చేయడం లాభదాయకమన్నారు. అపరాల పంట తొలినాళ్లలో ఆశించే పురుగులు, వాటి సస్యరక్షణ చర్యలు గురించి వివరించారు. మినప ఆకులపై చిన్న చిన్న రంధ్రాలు కనిపిస్తే, వాటి నివారణకు వేపనూనె లీటరు నీటికి ఐదు మిల్లీ లీటర్లు కలిపి పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు తిరుమలరావు, రామచంద్రరావు పాల్గొన్నారు.

320 మంది రోగులకు వైద్య పరీక్షలు


రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి శ్రావణి

రోలుగుంట: కె.నాయుడుపాలెం గ్రామ సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష–2 శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ శిబిరానికి వచ్చిన 320 మంది రోగులకు వైద్య నిపుణులు కె.శ్రావణి, జి.అనీష, వి.శ్యామకృష్ణ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ సిబ్బంది పోషకాహార స్టాల్ ఏర్పాటు చేసి పలువురికి అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని ఈవోపీఆర్డీ ఎస్. నూకరాజు పర్యవేక్షించారు. పంచాయతీ కార్యదర్శి ఎల్.శివ పాల్గొన్నారు.

ఎలక్ట్రీషియన్ డేగా ప్రకటించాలని ర్యాలీ

నర్సీపట్నం: జనవరి 27వ తేదీని ఎలక్ట్రీషియన్స్ డేగా ప్రకటించాలని కోరుతూ విజయలక్ష్మి దుర్గ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. థామస్ అల్వా ఎడిషన్ బల్బు కనిపెట్టిన 27వ తేదీని ఎలక్ట్రీషియన్ డేగా ప్రభుత్వం గుర్తించాలని అసోసియేషన్ ప్రతినిధులు ఎ.ఎ.రావు, ఎస్.రాజు కోరారు. వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారికి సరైన గుర్తింపు ఇచ్చి, రాయితీలు కల్పించి ఎలక్ట్రీషియన్లను ఆదుకోవాలన్నారు.



నర్సీపట్నం: పార్టీ శ్రేణులతో బయలుదేరుతున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్, బస్సులో వెళ్లేందుకు పయనమైన కార్యకర్తలు


చోడవరం: వాహనాల్లో బయలుదేరుతున్న పార్టీ శ్రేణులు


నాతవరం: సరుగుడులో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో బయలు దేరిన నాయకులు, కార్యకర్తలు

దారులన్నీ సీఎం సభ వైపే..

- భీమిలి బహిరంగ సభకు తరలిన జనం..
- వెల్లువలా కదలిన వాహనాలు
- జెండా ఊపి ప్రారంభించిన ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యే గణేష్


చోడవరంలో సీఎం సభకు వెళ్లే బస్సులకు జెండా ఊపుతున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

ఊరూవాడా కదిలింది.. చిన్నా పెద్దా అంతా ఏకమై సంగివలస సభ వైపే కదిలారు. గ్రామ గ్రామాన దండులా పయనమై.. దారులన్నీ అటువైపే అన్నట్టుగా ముందుకు సాగారు. వందలాది వాహనాల్లో కిక్కిరిసి తరలి వెళ్లడంతో రోడ్లన్నీ రద్దీని తలపించాయి. వెరసి తమ అభిమాన నేత జగనన్న రాకతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది.

చోడవరం: భీమిలి బహిరంగ సభకు చోడవరం నియోజకవర్గం నుంచి వేలాదిమంది ప్రజలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. భీమిలి సమీపంలో సంగివలస వద్ద శనివారం తలపెట్టిన సిద్ధం బహిరంగ సభకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరు కావడంతో చోడవరం నియోజకవర్గం నుంచి బస్సులు, ఆటోలు, ఇతర వాహనాల్లో పెద్ద ఎత్తున తరలివెళ్లారు. చోడవరం మండలంతోపాటు పట్టణం నుంచి 70 బస్సుల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, మరో 150 ఆటోల్లో పార్టీ అభిమానులు తరలివెళ్లారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ జెండా ఊపి వాటి ర్యాలీని ప్రారంభించారు. 32 గ్రామాల నుంచి ప్రజలు తరలివెళ్లారు. ఎంతో ఉత్సాహంగా తమ అభిమాన నేత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని చూసేందుకు వారంతా వెళ్లారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో భారీ బహిరంగ సభ జరగడం వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని నింపింది. అన్ని గ్రామాల్లో సందడి కనిపించింది. పార్టీ కార్యకర్తలు ఆనందంతో ఈ సభకు తరలివెళ్లారు.

నర్సీపట్నం: భీమిలిలో సీఎం సభకు నర్సీపట్నం నుంచి పార్టీ శ్రేణులు వెల్లువలా తరలివెళ్లాయి. ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో నర్సీపట్నం మండలం, మున్సిపాలిటీ నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో వెళ్లారు. 25 ప్రత్యేక బస్సుల్లో వేలాది మంది బయలుదేరారు. జైజై జగన్ నినాదంతో రెట్టించిన ఉత్సాహంతో సభకు తరలివెళ్లేందుకు పోటీ పడ్డారు. పార్టీ మండలాధ్యక్షుడు సుర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో విజయ సూచికను చూపిస్తూ ముందుకు సాగారు. నాలుగు మండలాల నుంచి పార్టీ శ్రేణులతో తరలివెళ్లిన వాహనాలు నర్సీపట్నం మెయిన్ రోడ్డులో పరుగులు తీశాయి.

మాకవరపాలెం: ఎన్నికల శంఖారావం బహిరంగ సభకు మండలం నుంచి భారీ ఎత్తున వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలివెళ్లాయి. ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం భీమిలి వద్ద సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సభకు పయనమయ్యారు. ఏ రహదారిలో చూసినా వైఎస్సార్‌సీపీ శ్రేణులు బయలు దేరిన వాహనాలతో రోడ్లు రద్దీగా దర్శనమిచ్చాయి. సభకు తరలివెళ్లి వారిలో తూర్పుకాపు సంఘం మండలాధ్యక్షుడు గొంతిన హరిబాబు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ భద్రాచలం, సచివాలయాల కన్వీనర్ చిటికెల రమణ, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు మూకల బాలకృష్ణ, యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు.

నాతవరం: భీమిలి నియోజకవర్గం సంగివలసలో సీఎం సభకు గిరిజన ప్రాంతం నుంచి ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు బయలుదేరి వెళ్లారు. నాతవరం నుంచి వైఎస్సార్‌సీపీ నాయకుడు కరక అప్పలరాజు, పీకే గూడెం నుంచి పార్టీ మండలాధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు, 31 గ్రామ పంచాయతీల నుంచి సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో ఉత్సాహంగా తరలి వెళ్లారు.

గొలుగొండ: భీమిలి బహిరంగ సభకు మండలం నుంచి రెండు వేలకు పైగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలి వెళ్లాయి. జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు లెక్కల సత్యనారాయణతో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాలు, బస్సుల్లో తరలివెళ్లారు. ఉదయం 9 గంటలకే తరలివెళ్లడంతో కోలాహలం నెలకొంది.

రావికమతం: భీమిలిలో సిద్ధం బహిరంగ సభకు మండలంలోని ప్రతి గ్రామం నుంచి పార్టీ శ్రేణులు, మహిళలు, అభిమానులు దండులా బయలు దేరారు. శుక్రవారం రాత్రి నుంచి ప్రతి గ్రామంలోనూ ఏర్పాట్లు ప్రారంభించారు. బస్సులు, కార్లలో కిక్కిరిసినంతగా బయలుదేరి వెళ్లారు. ఎంపీపీ పైల రాజు, జెడ్పీటీసీ తలారి రమణమ్మ ఆదిమూర్తి, పార్టీ అధ్యక్షుడు ముక్కా మహలక్ష్మినాయుడు, మండల సచివాలయ కన్వీనర్ కంచిపాటి జగన్నాథరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ, చోడవరం ఏఎంసీ వైస్ చైర్మన్ రాజాన నర్సింహులు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బంటు సన్యాసినాయుడుల ఆధ్వర్యంలో జయహో జగన్ అంటూ రామదండులా వెళ్లారు.

రోలుగుంట: భీమిలిలో సీఎం బహిరంగ సభకు మండలంలోని 24 పంచాయతీల నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. రోలుగుంట నుంచి జెడ్పీటీసీ పోతల లక్ష్మీరమణమ్మ, కొవ్వూరు నుంచి ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, కొమరవోలు నుంచి వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొర్లె వెంకటరామన్, జానకిరాంపురం నుంచి కొప్పుల వెలమ స్టేట్ డైరెక్టర్ టి.వి.రమణ, నిండుగొండ నుంచి మాజీ ఎంపీపీ శెట్టి సత్యనారాయణమూర్తి, బుచ్చింపేట నుంచి పార్టీ జిల్లా విభాగం ఉపాధ్యక్షుడు ఉలబాల రాము, అన్ని పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో కార్యకర్తలు జైజగన్, జైజై జగన్ అంటూ మరలా జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి కావాలని, రానున్న ఎన్నికలకు సిద్ధం, సింహం సింగిల్‌గానే వస్తుందనే నినాదాలు చేస్తూ, సభకు ఉత్సాహంగా తరలివెళ్లారు.

మాడుగుల/మాడుగుల రూరల్: వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు వేమవరపు రామధర్మజ, ఇన్‌చార్జి ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్, పట్టణాధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ శానాపతి కొండలరావు, ఉపాధ్యక్షుడు శ్రీనాథు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండలం నలుమూలల నుంచి 1200 మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మాడుగుల పట్టణంతో పాటు ఘాట్‌రోడ్ జంక్షన్ నుంచి బయలుదేరి వెళ్లారు. గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు సొంతంగా వాహనాలను సమకూర్చుకుని ప్రజలను తరలించారు.

దేవరాపల్లి: భీమిలిలో బహిరంగ సభకు మండలం నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లాయి. ఈ సందర్భంగా 27 పంచాయతీల నుంచి బయలుదేరిన ఆర్టీసీ బస్సులను వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు, జెడ్పీటీసీ కర్రి సత్యం, మండలాధ్యక్షుడు బూరె బాబూరావు జెండాలు ఊపి ప్రారంభించారు. వీటితోపాటు కార్లు, ఆటోలు, బైక్‌లపై సైతం తరలి వెళ్లారు. కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టరు వి. సింహాచలంనాయుడు, గవర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దాడి జగన్, రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి రొంగలి నారాయణమ్మ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు గొర్రుపోటు రమాదేవి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

కె.కోటపాడు: భీమిలిలో సిద్ధం బహిరంగ సభకు మండలం నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్, ఎంపీటీసీలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. చౌడువాడ, గొండుపాలెం, గుల్లేపల్లి, కె.కోటపాడు, దాలివలస, ఎ.కోడూరు. వారాడ గ్రామాలతోపాటు మండలంలోని 22 గ్రామ సచివాలయాల నుంచి స్వచ్ఛందంగా బస్సుల్లో బయలుదేరారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పిలుపు మేరకు అన్ని గ్రామాల నుంచి పార్టీ నాయకులు వెళ్లారు. ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, జెడ్పీటీసీ ఈర్లె అనురాధ, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజుతోపాటు సర్పంచ్, ఎంపీటీసీలు, కార్పొరేషన్ డైరెక్టర్లు తరలివెళ్లారు.

బుచ్చియ్యపేట: మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు సంగివలసలో సీఎం బహిరంగ సభకు బయలు దేరడంతో రహదారులన్నీ వాహనాలతో రద్దీగా మారాయి. జెడ్పీటీసీ దొండా రాంబాబు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, పార్టీ మండలాధ్యక్షుడు జె.కొండబాబు, కోవెల జనార్దనరావు, వైస్ ఎంపీపీలు దొండా నారాయణమూర్తి, గంప చినబాబుల ఆధ్వర్యంలో వీరంతా రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా చేసుకుని బయలు దేరారు.

చీడికాడ: సంగివలసలో సిద్ధం బహిరంగ సభకు మండలంలోని 13 సచివాలయాల నుంచి జనాలు భారీగా తరలివెళ్లారు. శనివారం ఉదయం ఆయా గ్రామాల నుంచి బస్సులు, ద్విచక్ర వాహనాలు, కార్లతో సభకు బయలుదేరి వెళ్లారు. ముందుగా అప్పలరాజుపురం నుంచి ఎంపీపీ కురచా జయమ్మ నారాయణమూర్తి, తురువోలు నుంచి జెడ్పీటీసీ లాలం శారదాజానకీరాం, జేబీపురం నుంచి వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, మిగిలిన గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పార్టీ జెండాలు ఊపి బహిరంగ సభకు తరలివెళ్లారు.


నాతవరం: పార్టీ నేత కరక అప్పలరాజు ఆధ్వర్యంలో వెళ్తున్న పార్టీ శ్రేణులు


చీడికాడ: జేబీపురం నుంచి సభకు తరలివెళ్తున్న పార్టీ శ్రేణులు


బుచ్చెయ్యపేట: బస్సులో మహిళల విజయ సంకేతం


రావికమతం: తోటకూరపాలెం నుంచి బయలు దేరుతున్న ఎంపీపీ పైల రాజు, కార్యకర్తలు


మాడుగుల నుంచి వెళ్తున్న పార్టీ శ్రేణులు, అభిమానులు


దేవరాపల్లి నుంచి పయనమైన మహిళలు, పార్టీ శ్రేణులతో కిలపర్తి భాస్కరరావు, డాక్టరు నాయుడు


రోలుగుంట నుంచి తరలి వెళ్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు


గొలుగొండ నుంచి బయలుదేరిన నాయకులు, కార్యకర్తలు


కె.కోటపాడు: చౌడువాడ నుంచి బస్సుల్లో పార్టీ నాయకులతో కలిసి వెళ్తున్న జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజీరాజు


కె.కోటపాడు: దాలివలస నుంచి సీఎం సభకు పయనమైన పార్టీ నాయకులు


కె.కోటపాడు: గొండుపాలెం నుంచి సభకు బయలుదేరిన నాయకులు


కె.కోటపాడు: ఎ.కోడూరు నుంచి బస్సులో వెళ్తున్న నాయకులు


మాకవరపాలెం: తామరం నుంచి తరలిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు


బుచ్చెయ్యపేట: పార్టీ శ్రేణుల విజయ సంకేతం


చీడికాడ నుంచి సమావేశానికి తరలిన జనాలు

జగనన్న సురక్షకు విశేష స్పందన

చీడికాడ: జగనన్న ఆరోగ్య సురక్ష –2 శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బి.రమాదేవి కోరారు. శనివారం అర్జునగిరిలో ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో జయప్రకాష్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. పెదగోగాడ వైద్య సిబ్బంది, ఆప్తాలమిస్ట్, చిల్డ్రన్ డాక్టర్లు 351 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో అర్జునగిరి, చీడిపల్లి పంచాయతీలకు చెందిన రోగులు పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో చీడిపల్లి సర్పంచ్ కసిరెడ్డి సూర్యనారాయణ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.


రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

రూ.5.65 కోట్లతో తారురోడ్డు నిర్మాణం

- పనులను ప్రారంభించిన డిప్యూటీ సీఎం బూడి

చీడికాడ: గిరిగ్రామాల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. వి.బి.పేటలో శివారు కొండేంపూడి, గొప్పూరు, జైపురం, ముడిచర్ల గ్రామాలకు వెళ్లేందుకు రూ.5.65 కోట్లతో నిర్మించే తారు రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ దార్శనికుడని, ఓట్ల కోసం ఏ రోజూ జనాలను మభ్య పెట్టలేదన్నారు. వి.బి.పేట శివారు గ్రామాల్లో 250 జనాభా ఉందని, గత పాలకులు రోడ్లు వేస్తామని వీరిని నమ్మించి మోసగించారన్నారు. వీరి సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే నిధులు మంజూరు చేశారన్నారు. ఇక్కడ రోడ్డుపై టీడీపీ నేతలు దుష్ప్రచారం చేసినట్టు తన దృష్టికి వచ్చిందన్నారు. దీనికి నాలుగు గ్రామాల పెద్దలు స్పందించి వారిని తమ గ్రామాలకు రాకుండా తరిమికొడతామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వంటాకు నర్సింహమూర్తి, ఎంపీపీ కురచా జయమ్మ, పోతల రమణ, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, నాయకులు సుంకర శ్రీను, విశాఖ డెయిరీ డైరెక్టరు శీరంరెడ్డి సూర్యనారాయణ, షేకు సూర్యనారాయణ, సోలం కొండబాబు, కోట గంగరాజు, ఆగరి రాము పాల్గొన్నారు.


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం బూడి

చిననందిపల్లి మాజీ సర్పంచ్ మృతికి సంతాపం

దేవరాపల్లి: చిననందిపల్లి మాజీ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పోతల రామునాయుడు మృతికి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సంతాపం తెలిపారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రామునాయుడు శనివారం తన ఇంట్లోనే తుది శ్వాస విడిచారు. అతడి మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. మృతుని కుమారుడు రఘు, కోడలు, సర్పంచ్ చెల్లయ్యమ్మ ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. జెడ్పీటీసీ కర్రి సత్యం, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు, మండలాధ్యక్షుడు బూరె బాబూరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఘన నివాళులర్పించారు.

ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాలు


కలెక్టర్, డీఎంహెచ్‌వోల నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న ఏవో వాసుదేవరావు, 108 ఇ.ఎం.టి. శరగడం ప్రసాదు

మాడుగుల/మాడుగుల రూరల్: గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని మాడుగుల ఏరియా పశువైద్యశాల ఏడీ డాక్టర్ వి. చిట్టినాయుడు అనకాపల్లిలో కలెక్టరు రవి పట్టాన్‌శెట్టి నుంచి ప్రశంసాపత్రం అందుకున్నారు. మాడుగుల, చీడికాడ మండలాల్లో పశుసంవర్ధక శాఖ లక్ష్యాలను పూర్తి చేసినందుకుగాను ఈ గుర్తింపు లభించింది. ఏవో ఎం. వాసుదేవరావు, పోతనపూడి సచివాలయం వీఏఏ టి. గౌరీనాయుడు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. డీఎంహెచ్‌వో హేమంత్ నుంచి 108 అంబులెన్స్‌లో ఇ.ఎం.టి. శరగడం ప్రసాదు అందుకున్నారు.

నాతవరం ఎంపీడీవో హనుమంతరావు బదిలీ

నాతవరం: స్థానిక ఎంపీడీవో ఎస్.హనుమంతరావు తూర్పుగోదావరి జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన ఆర్నెల్ల క్రితం ఉద్యోగోన్నతిపై ఇక్కడకు వచ్చారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో తూర్పుగోదావరి జిల్లాకు బదిలీ చేసినట్లుగా కమిషనరేటు నుంచి ఆదేశాలు వచ్చిన విషయం తెలిసిందే. ఇక్కడకు ఇతర జిల్లా నుంచి అధికారి రానున్నట్టు తెలుస్తోంది.